

Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 155
సంచిక : 270
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

గురువారం, జూన్ 11, 2026

# రేవంత్ పథకాలు పెద్దలకే

**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**- టీ మీడియా జూన్ 10 ముదిగొండ :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలు కేవలం పెద్దలకే ఉపయోగపడుతున్నాయి తప్ప, పేద ప్రజలకు వాటి వల్ల ఎలాంటి లాభం లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తీవ్రంగా విమర్శించారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా 25వ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజావ్యతిరేక ప్రభుత్వాలు నడుస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం చేసిన వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే:మూసీ జపం – హిట్లర్ పాలన: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు మాట్లాడినా కేవలం మూసీ ప్రక్షాళన గురించే మాట్లాడుతున్నారు. తానే స్వయంగా ఒక హిట్లర్ లాంటి వాడినని రేవంత్ రెడ్డి చెప్పుకోవడం సరికాదు. ప్రపంచవ్యాప్తంగా హిట్లర్ నైజాన్ని అందరూ వ్యతిరేకిస్తున్నారనే విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలి. మతాల మధ్య చిచ్చు: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎప్పుడూ హిందువులు, ముస్లింల గురించే మాట్లాడుతోంది. భారతదేశంలో శతాబ్దాలుగా హిందూ, ముస్లింలు ఎంతో కలిసిమెలిసి జీవిస్తున్నారు. కానీ, బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం వారి మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోంది. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యానికి చోటు లేకుండా పోయింది. నీట్ పేపర్ లీక్ దుమారం: దేశంలో ఎంతో మంది విద్యార్థులు ఎంతో కష్టపడి నీట్ పరీక్షలు రాస్తే, ఆ పేపర్లు లీక్ చేశారు. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంటే కేంద్ర ప్రభుత్వం కనీసం దాని గురించి మాట్లాడటం లేదు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. బొద్దింకల పార్టీతో మోడీకి వణుకు: ఈ మధ్య కాలంలో కొత్తగా 'బొద్దింకల పార్టీ' (కాక్రోచ్ జనతా పార్టీ) ఒకటి తెరపైకి వచ్చింది. ఈ పార్టీ రావడంతో ప్రధాని నరేంద్ర మోడీలో వణుకు మొదలైందని తమ్మినేని ఎద్దేవా చేశారు. ఈ మహాసభల్లో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు, సిపిఎం నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యకస జిల్లా అధ్యక్షుడిగా మెరుగు , ప్రధాన కార్యదర్శిగా ఎర్రా



ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం 25వ జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిశాయి. మహాసభలముగింపుసందర్భంగా ం ఎ ం ం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగఎన్నుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మెరుగు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎర్రా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మొత్తం 45 మంది సభ్యులతో నూతన జిల్లా కార్యవర్గ కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. జిల్లాలోని వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి హామీ చట్టం సక్రమంగా అమలు జరిగేలా చూస్తామని, కార్మికులను ఐక్యం చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ మహాసభల్లో జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**టీ మీడియా, జూన్ 10,ఖమ్మం :** అర్హులైన ప్రతి ఓటరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 12 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 10 లక్షల మంది వరకు ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందన్నారు. వివిధ కారణాల వల్ల మిగిలిన 20 శాతం ఓటర్ల మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీలు అత్యంత బాధ్యతగా తీసుకోవాలని, బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు సకాలంలో స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని స్పష్టం చేశారు. మ్యాపింగ్ పూర్తయిన ప్రతి ఓటరు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని, ఫారం సమర్పించని పక్షంలో వారి పేరు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉండదని స్పష్టం చేశారు. అనంతరం అభ్యంతరాలు నమోదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి సమస్యలు తలెత్తుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారుప్రస్తుతం జిల్లాలో అనామలీలను గణనీయంగా తగ్గించగలిగామని, గతంలో 30 శాతం ఉన్న అనామలీలను ప్రస్తుతం 20 శాతానికి తగ్గించామని తెలిపారు. 80 శాతం మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లలో సిస్టమ్ ద్వారా గుర్తించిన అనామలీలకు నోటీసులు జారీ చేసి పరిశీలన చేపడతామని చెప్పారు. తండ్రి–కొడుకు సంబంధంగా మ్యాపింగ్ చేసిన ఇద్దరి మధ్య వయస్సు వ్యత్యాసం 15 సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నా, తాత–మనవడు సంబంధంగా నమోదు చేసిన వారి మధ్య తక్కువ వ్యత్యాసం ఉన్నా వాటిని అనామలీలుగా పరిగణించి నోటీసులు జారీ అవుతాయని తెలిపారు. అనామలీల సమస్య పరిష్కారానికి పూర్తి ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో గుర్తించిన లోపాలు గల ప్రతి అనామలీ ఓటరుకు నోటీసులు జారీ చేసి, వారి వివరణలు స్వీకరించి సవరణలు చేపట్టాల్సి ఉంటుందని చెప్పారు. మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో

3లో

# అభివృద్ధి పనులను ప్రభుత్వం నిర్లక్ష్యం

**-మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**



**టిమీడీయా,జూన్ 10, కురవి:** ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. మంగళవారం డోర్నకల్ నియోజకవర్గం, కురవి మండలం కాకులబోడు తండాలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె గ్రామస్థులతో మాట్లాడారు.

**రోడ్డు పనులపై ఆగ్రహం**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ శాఖ నుంచి మంజూరైన కాకులబోడు తండా నుంచి చిన్నగూడూరు మండల కేంద్రానికి లింక్ రోడ్డు (2 కి.మీ) పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంపై గ్రామస్థులు మాజీ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన సత్యవతి రాథోడ్, ట్రైబల్ వెల్ఫేర్ సీఈ బాలు నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు. సకాలంలో రోడ్డు పూర్తి చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఆమె అన్నారు.

మిషన్ భగీరథ నిలిచిపోయింది,

గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు విన్నవించారు. అ కోసం నిరంతరం పోరాడుతానని సత్యవతి రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ మాల్సూర్, ఉప సర్పంచ్ గూగులోత్ శ్రీలత, బీఆర్ఎస్ నాయకులు ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను నాయక్, గుగులోత్ నెహ్రూ నాయక్, బాదే నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతు ప్రజా సంక్షేమం

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య**

**టీ మీడియా, జూన్ 10 ,కామేపల్లి:** రైతు ప్రజా అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం కొండాయి గూడెం, కామేపల్లి సహకార సంఘాల్లో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు. అనంతరం రామకృష్ణాపురం పంచాయతీలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూముల్లో భూసారాన్ని పెంచుకోవాలంటే పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని

3లో



## బాలికపై దాడి అత్యంత హేయం'

**బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటాం**

**మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**

**టీ మీడియా జూన్ 10, ఖమ్మం రూరల్ :** ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అన్ని విధాలా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితుడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను కోరారు.

## డివైడర్‌ను ఢీకొన్న ఆటో.. డ్రైవర్ మృతి



**టీ మీడియా జూన్ 10, బూర్గంపహాడ్:** డివైడర్‌ను ఆటో ఢీకొనగా డ్రైవర్ మృతిచెందిన సంఘటన బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సారపాక గాంధీనగర్‌లో నివసిస్తున్న శివ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి సారపాక వారాంతపు సంత నిర్వహించే ప్రాంతం వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఆటో ఒక్కసారిగా పల్టీకొట్టడంతో డ్రైవర్ శివ కిందపడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు, వాహనదారులు చికిత్స కోసం భద్రాచలం ఏరియా ఆస్పత్రికి శివను తరలించగా కొద్దిసేపటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.



## పాలేరు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

**టీ మీడియా జూన్ 10, కూసుమంచి:**మండలంలోని పాలేరు గ్రామపంచాయతీ పలు అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఖమ్మం నుండి సూర్యాపేట వైపు పాలేరు గ్రామం మధ్యగుండా వెళ్ళు రహదారి ప్రక్క నివాసాలు లోతట్టుగా ( రోడ్డుకు క్రిందుగా )ఉన్నాయి. వర్షాకాలంలో రోడ్డు మీదు వర్షపు నీరు సైతం నివాసాల వైపుగా ప్రవహిస్తోంది. అధిక వర్షాలు కురిసినప్పుడు ఆ నీటి ప్రవాహం వల్ల ప్రజాజీవనం కి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వర్షపు నీటి ప్రవాహాన్ని సైడ్ డ్రైన్ కాలువ ద్వారా మళ్లించేందుకు సర్పంచ్ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో సైడ్ కాలువ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. లక్షల రూపాయల గ్రామపంచాయతీ నిధులతో ఈ పనులు జరుగనున్నాయిసైడ్ డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే లోతట్టు గృహ నివాస ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎలిసెట్టి ఉపేందర్ వార్డు సభ్యులు గోపే రాము చాపల స్రవంతి ఎస్.కె రంజాన్ బత్తుల నరసయ్య పాలేరు గ్రామ పెద్దలు సామిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పందిరి వీరారెడ్డి ఎడవెల్లి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి



**టీ మీడియా జూన్ 10 ,కామేపల్లి:** కామేపల్లి గ్రామానికి చెందిన షేక్ మోహిన్ పాషా, వయసు 47 సంవత్సరాలు, అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఉదయం 8:30 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి ఇల్లందు వెళ్లి మరల తిరిగి వస్తున్న సమయంలో ఊట్కూరు గ్రామ శివారికి వచ్చేసరికి అట్టి వ్యక్తి నడిపే బైకు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కరెంటు స్తంభానికి గుద్దుకొని, రోడ్డు పక్కన పొలంలో పడిపోయి చనిపోవడం జరిగింది, ఇట్టి విషయంపై అతని భార్య షేక్ మై బూబి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేయడం జరుగుతుందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# వీరయ్య ,బుచ్చిరాములు మేస్త్రీలకు అంతిమ వీడ్కోలు

**వందలాది కార్మికుల మధ్య ఘనంగా అంతిమయాత్ర**

**నివాళులర్పించిన సిఐటియు నాయకులు**

**టీ మీడియా,జూన్10,సింగరేణి(కారేపల్లి):**భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) సీనియర్ నాయకులు, సుతారి మేస్త్రీలు చిత్తాలూరి వీరయ్య, బుచ్చి రాములు మృతికి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కొమ్ముగూడెంలో బుచ్చి రాములు, విశ్వనాథపల్లి లో వీరయ్య పార్థివ దేహాలపై సీఐటీయూ జెండాలు కప్పి సంతాపం తెలియజేశారు. చిత్తులూరి వీరయ్య అంతిమయాత్రను భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కారేపల్లి క్రాస్‌రోడ్డు నుంచి కారేపల్లి మీదుగా స్వగ్రామమైన విశ్వనాథపల్లి వరకు నిర్వహించారు. వందలాది మంది కార్మికుల ప్రదర్శనతో, వేలాది మంది ప్రజల అశ్రు నయనాల మధ్య అంతిమయాత్ర సాగింది. ఈ కార్యక్రమాన్ని సీఐటీయూ మండల కన్వీనర్ కే.నరేంద్ర, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కేలోతు రవి,కార్యదర్శి శనగ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిత్తులూరి వీరయ్య, బుచ్చిరాములు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకులని, భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ అంతిమయాత్రలో బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనీశా లక్ష్మి ,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కే. నరేంద్ర, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కేలోత్ రవి, శనగ రాంబాబు, భోగిళ్ల వెంకటేశ్వర్లు, ముక్క సీతారాములు, హమాలీ యూనియన్ నాయకులు ఆరెల్లి శ్రీరాములు, సీనియర్ నాయకులు తలారి దేవప్రకాశ్, రేగళ్ల మంగయ్య, వల్లభనేని మురళి, వడ్డె అజయ్‌బాబు, సూరపరెడ్డి ఇంద్రారెడ్డి, చీమలధారి సత్యనారాయణ,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ



పగడాల మంజుల, మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, బీఆర్ఎస్ నాయకులు తాత వెంకటేశ్వర్లు, ఎస్కే గౌసుద్దీన్, డొంకెన రవీందర్, కాంగ్రెస్ నాయకులు తోటకూరి రాంబాబు, దమ్మాలపాటి రాంబాబు, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రముఖ వ్యాపారులు మొరిశెట్టి జగన్, యర్రా నర్సింహారావు, ఎస్ఎస్–ఎస్ బ్రిక్స్ వెంకటేశ్వర్లు, సుతారి మేస్త్రీలు నారాయణ, వెంకటేశ్వర్లు, కిరణ్, రాములు, శ్రీను తదితరులతో పాటు వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొని నివాళులర్పించారు.





## ఆర్యవైశ్యసంక్షేమసంఘంఆధ్వర్యంలో

## డాక్టర్ పులిపాటి ప్రసాద్‌కు ఘన సన్మానం

**టీ మీడియా జూన్ 10 , ఖమ్మం:**విద్యా, సామాజిక, సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ వేలాది మందికి స్ఫూర్తిగా నిలిచిన ప్రముఖ విద్యావేత్త, పులిపాటి విద్యాసంస్థల అధినేత, ఖమ్మం పౌర సమితి అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ గారికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రెండోసారి నియమితులైన సందర్భంగా పులిపాటి నగర్–2లోని పులిపాటి మినీ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. 2008లో భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా వాగ్దేవి విద్యా పురస్కారం అందుకున్న డాక్టర్ పులిపాటి ప్రసాద్, పులిపాటి ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు విద్య, ఆర్థిక సహాయం, అన్నదాన సేవలు అందిస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. సమాజంలో ఆపద్బాంధవుడిగా, విద్యాదాతగా ఆయన సాధించిన గుర్తింపు అభినందనీయమన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమర్నాథ్ లక్ష్మీనారాయణ నాయకత్వంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిరిగి బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రముఖులు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి సమాజానికి మరింత సేవ చేయాలనిఆకాంక్షించారు. ఈసందర్భంగాప్రసాద్యాలువాలు,జ్ఞాపికలతోఘనంగాసత్కరించారు. కార్యక్రమంలో సిద్ధంశెట్టి శ్రీకాంత్, కోదుమూరు భద్రయ్య, కోదుమూరు జగన్నాథం, మాశెట్టి వరప్రసాద్, కొంకిమళ్ల మృత్యుంజయ గుప్తా, పాలవాయి వెంకటేశ్వర్లు, దాస శ్రీనివాసరావు, వజినేపల్లి చంద్రశేఖర్ గుప్తా, తేలుకుంట్ల ఓంకార్, వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, విద్యాల విశ్వనాథ్ గుప్తా, కాజా వెంకటేశ్వరరావు, సుగ్గల శ్రీహరి, గోపాలరావు, తేలు కుంట్ల ధనుంజయ తాడికొండ అరవింద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ డాక్టర్ పులిపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## బాలయ్య జన్మదిన వేడుకలు

**టిమీడీయా,జూన్ 10, మధిర :**పట్టణంలో అంబేద్కర్ సెంటర్ వద్ద సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా బాలయ్య అభిమాని నరమనేని అనిల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బాలయ్య బాబు మరిన్ని సినిమాలు చేస్తూ ప్రజలను అలరించాలని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిళ్లపల్లి కృష్ణప్రసాద్,కిషోర్,ముత్తారపు గోపి,. యర్రం వెంకటకృష్ణ,ఫణి,మాట్టూరి దుర్గ,గుదే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.






## గ్రామ సమగ్ర అభివృద్ధి ధ్యేయం

**సర్పంచ్ గుగులోతు రమాదేవి.**

**టీ మీడియా జూన్ 10 కామేపల్లి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రుక్కీ తండా గ్రామపంచాయతీ లో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామసభలో గ్రామ అభివృద్ధి పనులు, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలపై చర్చించారు. గ్రామస్తుల సూచనలు, సమస్యలను సర్పంచ్ రమాదేవి అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్క నాటి పెంచాలని సర్పంచ్పేర్కొన్నారు. పిల్లలందరిప్రభుత్వబడిలోచేర్పించాలని. ఆమెకోరారు. ఈ కార్యక్రమంలోజిపిఓకందయ్య. లైన్మెన్మధుఏఈఓభాస్కర్. ప్రధానోపాధ్యాయులుశ్రీనివాసరావు. లలిత రాములు వార్డు మెంబర్లు బానోతు బుజ్జి. కురసం రామ్మూర్తి. గుగులోతు మంగ్యా. పంచాయతీ కార్యదర్శి ఎం డి ఫజల్ ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ అధికారి కు ఘన సన్మానం

**టీ మీడియా జూన్ 10 కురవి:**మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎస్. విజయచంద్ర గురువారం కురవి మండల కేంద్రా ని విచ్చేసిన సందర్భంగా రైతు వేదికలో ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, పెస్టిసైడ్స్ అసోసియేషన్ బాధ్యులు నూతక్కి రఘుపతి,వాసవి రవి, ఆవిరేదామోదర్, ఉపేందర్, ధరావత్ సాగర్, వడ్డె సతీష్, ఎఓ నరసింహారావు,తదితరులు శాలువాతో సన్మానించరు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### గ్రోమోర్ సెంటర్‌లో వ్యవసాయ అధికారిణి తనిఖీలు



**టీ మీడియా, జూన్ 10, ముదిగొండ** :రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ముదిగొండ మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) సరిత పేర్కొన్నారు. బుధవారం ముదిగొండ మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్‌ను ఆమె పోలీసు సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులోని విత్తనాలు, ఎరువుల నిల్వలను, స్టాక్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి సరిత మాట్లాడుతూ వ్యాపారులకు పలు కీలక సూచనలు చేశారు:రసీదు తప్పనిసరి: విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకూ వ్యాపారులు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి.స్టాక్ నమోదు: దుకాణంలో ఉన్న నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలి.కఠిన చర్యలు: నిబంధనలకు విరుద్ధంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం.సమాచారం ఇవ్వాలి: మండలంలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే రైతులు, ప్రజలు వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలి.రైతులు మోసపోకుండా ఉండేందుకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం

### -పాల్గొన్న జిల్లాఅధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**టీ మీడియా జూన్ 10ఖమ్మం** ::ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ సర్ విషయంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు జిల్లా లోని ఐదు నియోజకవర్గాలలో శిక్షణ తరగతులు నిర్వహించుట గురించి, బూత్, గ్రామ,మండల,పట్టణ కమిటీలను ఈనెల 30 వ తేదీ లోగా పూర్తి చేయాలని మండల,పట్టణ అధ్యక్షులకు దిశానిర్దేశం చేసినారు. జిల్లా లోని వివిధ మండలాలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులను ఇంచార్జి లుగా నియమించటం జరిగినదని,సంబంధిత ఇంచార్జి లు వారికి కేటాయించిన మండలాలలో పర్యటించి సంబంధిత నియోజకవర్గ శాసనసభ సభ్యుల ఆమోదంతో కమిటీలు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేసినారు.అరాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూరంశెట్టి నాగభూషణం,పులిపాటి వెంకయ్య, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళికృష్ణ, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, మధిర అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వైరా ఆత్మకమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు గార్లు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, బ్లాక్,మండల,పట్టణ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జీలుగుతో భూమికి బలం, రైతుకు లాభం



**టిమీడీయా,జూన్ 10,కురవి:** రైతులు తమ పొలాల్లో జీలుగు సాగు చేయడం వల్ల భూమి సారవంతమై ఎరువుల ఖర్చు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. విజయచంద్ర తెలిపారు. బుధవారం కురవి ఆంధ్రా బ్యాంక్ సొసైటీలో రైతులకు జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో జీలుగు విత్తనాలు చల్లి పూత దశలో పొలంలో కలియదున్నాలని సూచించారు. దీనివల్ల మొక్కకు అవసరమైన నత్రజని, భాస్వరం, పొటాషియం, మాంగనీస్, ఇనుము, క్యాల్షియం వంటి సూక్ష్మ పోషకాలు అందుతాయని వివరించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, బ్యాంక్ ఎండీ, ఏఏవో రాజేశ్వరి, విజయేందర్, జితేందర్ పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

### వ్యవసాయ శాఖ అధికారి బాబురావు



**టీ మీడియా, జూన్ 10,భద్రాద్రి కొత్తగూడెం** :జిల్లా రైతులు ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం పంపిణీలో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున వ్యవసాయ కార్యకలాపాలను జాగ్రత్తగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం లేదా వర్షాలలో అంతరాలు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. భూమిలో తగినంత తేమ ఏర్పడిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తాలని, తేమ లేకుండా విత్తనాలు వేయడం వల్ల మొలక శాతం తగ్గి రైతులకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. వర్షాల ఆలస్యం లేదా తక్కువ వర్షపాతం పరిస్థితులు కొనసాగితే రైతులు తక్కువ కాలవ్యవధిలో పూర్తయ్యే, తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలైన కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, కొర్రలు, సామలు వంటి పంటల సాగును పరిశీలించాలని సూచించారు.ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించాలని, విత్తన శుద్ధి చేపట్టాలని, పొలాల్లో తేమ సంరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రాలు మరియు వాతావరణ శాఖ సూచనలను అనుసరిస్తూ పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామసభ



**టీ మీడియా,జూన్ 10,అశ్వాపురం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బానోత్ సదర్ లాల్ అధ్యక్షుతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు మండల స్థాయి అధికారులు హాజరై ప్రణాళిక అమలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలో రాబోవు వర్షాకాలంలో తీసుకోవలసిన చర్యలు ముందుగానే గుర్తించి ప్రజల ఆరోగ్యంగా ఉండేలా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామస్థుల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను అధికారులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీవో ముత్యాలరావు, ఎంఈఓవీరస్వామి,వైద్యాధికారి అఖిల్ సాయి,ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్, ఆర్ డబల్యు ఎస్ ఏ ఈ కిషోర్ పంచాయత్ రాజ్ ఏ ఈ రెంహార్డ్ ఆర్ ఐ లీలావతి ఏ పీ వో సీతారామయ్య పంచాయతీ కార్యదర్శి యాకుబ్ వార్డ్ సభ్యులు వేములపల్లి హసీత, మొరివినేని చంద్రకళ, కణతల ధనలక్ష్మి, నూకల లింగయ్య, చింతల అనుపమ, కోర్స ముత్తమ్మ, చిట్టిపల్లి రమాదేవి, జరుపుల కౌసల్య , ఏ ఎన్ ఎం లు, ఆశ లు అంగన్వాడీ టీచర్ లు మరియు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధిలు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఓటరు

భద్రపరుస్తామని తెలిపారు.అనామలీలుగా గుర్తించిన ఓటర్ల వద్ద సంబంధిత పత్రాలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు జూలై 15 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్‌ఏలను నియమించి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు.పాత ఎస్‌ఎస్‌ఆర్ జాబితాలో ఉండి మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్నికల సంఘం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని, రేషన్ కార్డును గుర్తింపు పత్రంగా పరిగణించబోమని స్పష్టం చేశారు. మ్యాపింగ్ కాని ఓటర్ల ప్రస్తుత స్థితి, గ్రామంలోనే నివసిస్తున్నారా, జీవించి ఉన్నారా లేదా, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. జనన తేదీలను కూడా పరిశీలిస్తామని చెప్పారు.జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రిలో ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాలని తెలిపారు. డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ కాని ఓటర్ల నుంచి ఫారాలతో పాటుగుర్తింపు పత్రాలు కూడా సేకరిస్తారని, అనామలీ ఓటర్ల సమస్యలను అవసరమైన పత్రాల ఆధారంగా పరిష్కరిస్తామని చెప్పారు.

జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్‌ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, రమేష్, పి. నాగరాజు, బీజేపీ ప్రతినిధులు రాజేష్, వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు గోపాలరావు, సత్యనారాయణ, సిపిఎం డి.తిరుపతి, ఎన్.వీరబాబు, ఆప్ ప్రతినిధి పి.శ్రీనివాస్, టీడీపీ పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, బిఎస్పి సిహెచ్ నాగేశ్వర రావు, ఎం.నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రజా సంక్షేమం

తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో ప్రజల సమస్యలు అధికారులు తెలుసుకొని సమస్యలు అక్కడికక్కడ పరిష్కరించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని వెల్లడించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు . ఇతర పార్టీల కలబొల్లి మాయ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి, కొండయి గూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, హనుమంతరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రవీందర్ ,ఎస్సై శ్రీకాంత్, ఏవో తారా దేవి, సర్పంచులు అనురాధ, బుల్లి ,ద్వాలి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పత్తే మహమ్మద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ ,తోటకూరి శివయ్య, మాజీ ఎంపీపీ సరిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రేగులగూడెంలో గ్రామసభ నిర్వహణ

### గ్రామ అభివృద్ధే లక్ష్యం -- సర్పంచ్ మోతే వీరస్వామి

### ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందాలి -- అడ్డగోడ ఐలయ్య

**టీ మీడియా,జూన్10,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీలో బుధవారం గ్రామసభ నిర్వహించారు.గ్రామపంచాయతీ సర్పంచ్ మోతే వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమ అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోతే వీరస్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ముఖ్యమని,గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకుడు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి,అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు.అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన ప్రతి కుటుంబానికి అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### -మాజీ ఎమ్మెల్యే పిలుపు

**టీ మీడియా, జూన్ 10,దమ్మపేట:**అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై 80 శాతం పూర్తయిన జలవాగు రహదారి పనులు రెండేళ్లు గడిచినా ఇంకా పూర్తికాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.నెల రోజుల్లోగా రహదారి పనులు పూర్తి చేయకపోతే గ్రామస్తులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.బుధవారం అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం మారప్పగూడెం గ్రామంలో వెద్దుల కృష్ణ -- జానకమ్మ దంపతుల కుమార్తె వివాహ వేడుకకు హాజరైన మెచ్చా నాగేశ్వరరావు నూతన వధూవరులను ఆశీర్వదించారు.